RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 25 ఆదివారం సంపుటి : 28 సంచిక : 43



2లో

# జిల్లా లో టీడీపీ అభ్యర్ధులు వీరే

## - ప్రకటించిన చంద్రబాబు

# పార్టీ విధేయుడు గూడూరి కే పట్టం

## - పార్టీ ముఖ్యం... బాబు మాటే వేదం... ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: కష్టకాలంలోనూ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నాయకులు,కార్యకర్తలకు ప్రాధాన్యమిచ్చే పరంపరను తెలుగు దేశం పార్టీ కొనసాగిస్తోంది.తాజాగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా టీడీపీ తరపున కనిగిరి నియోజకవర్గానికి చెందిన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబుని నియమించటం అందుకు దర్పణం పడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత నుంచి వైపాలెంలో టీడీపీకి ఇన్చార్జి లేరు. ఎమ్మెల్యేగా ఉంటూ తిరి పార్టీలోకి వచ్చిన డేవిడ్ రాజు కూడా ఎన్నికలకు ముందు మళ్లీ వైసీపీలో చేరారు.తిరిగి ఆయన టీడీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇంకోవైపు వైపాలెం ఇన్చార్జ్ బాధ్యతల కోసం పార్టీతో సంబంధం లేని కొత్త వ్యక్తులు కూడా పోటీపడ్డారు.

### ఎరిక్షన్ ని ఒప్పించిన బాబు

ఈనేపథ్యంలో చంద్రబాబునాయుడు, లోకేష్ లు ఈ విషయంపై ప్రత్యేక దృష్టిసారించారు. పార్టీ విధానానికి అనుగుణంగా అంకితభావంతో పనిచేసే ఎరిక్షన్ బాబుకు ప్రాధాన్యమిచ్చి ఎంపిక చేశారు. విద్యార్థి జీవితం అనంతరం రాజకీయాల్లోకి వచ్చిన ఎరిక్షన్ ఆరంభం నుంచి ఇప్పటి వరకు టీడీపీతోనే ఉన్నారు. పదవులు, అధికారానికి అతీతంగా స్థానిక ముఖ్య నాయకుల పార్టీ ఫిరాయింపులను పట్టించుకోకుండా పార్టీతో నడిచిన దళిత నేతగా గుర్తింపుపొందారు. వెలిగండ్ల మండలం మొగళ్లూరుకి చెందిన ఎరిక్షన్బాబు విద్యాభ్యాసం అనంతరం 1993 ప్రాంతంలో టీడీపీలో చేరారు. తొలిసారిగా 1995లో స్వగ్రామంలో అన్ రిజర్ ఎంపీటీసీ స్థానంలో పోటీచేసి గెలుపొంది టీడీపీ తరపున ఎంపీపీ అయ్యారు. 2002లో జడ్పీటీసీగా కూడా గెలుపొందారు.ఒక పర్యాయం సర్పంచ్ గా కూడా పనిచేశారు. ఇదే సమయంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు. జిల్లా కమిటీలో స్థానం పొందారు. అనంతరం రాష్ట్రస్థాయిలో పదవులు నిర్వర్తించారు. రాష్ట్ర విభజన అనంతరం టీడీపీ ప్రభుత్వం లిడ్ క్యాంప్ చైర్మన్ గా నియమించింది. పార్టీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. గత రెండు పర్యాయాలుగా ఎస్ ఎన్ పాడు టిక్కెటిని ఆశించి విఫలం చెందిన ఎరిక్షన్ ప్రస్తుతం 2లో

# మండల వైసీపీ నేతల్లో స్తబ్దత..!

## - ఉత్సాహం వచ్చేది ఎలా...?

## - నాయకుల అనైక్యత కొంప ముంచనుందా?



అగ్ని న్యూస్,మార్కాపురం: సార్వత్రిక ఎన్నికలకు రెండు నెలల ముందే వైఎస్సార్సీపీ పార్టీ కార్యకలాపాల్లో ఎర్రగొండపాలెం వైసిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ వేగం పెంచినా క్యాడర్లో మాత్రం ఉత్సాహం రావట్లేదు. ఆయన స్వయంగా మండలంలో పర్యటనలు చేస్తున్నా కొంతమంది సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు మాత్రం వేచి చూద్దాం ఆయన వద్ద నుండి పిలుపు వస్తే పనిచేద్దాం అనే ధోరణిలో ఉన్నారు.విషయానికొస్తే పెద్దారవీడు మండలంలో గత పంచాయతీ పోరు వరకు ఫ్యాన్ గాలి జోరు మీద ఉంది.తర్వాత జరిగిన పరిణామాలు వల్ల ప్రతి గ్రామంలో మూడు గ్రూపులుగా విడిపోయి ఫ్యాన్ స్పీడ్ ను తగ్గించారు.ముఖ్యంగా మండలంలో 19 పంచాయితీ లు ఉండగా వైసిపి 16, టిడిపి 3 పంచాయతీలు గెలుపొందారు.అయితే వైసీపీ గెలుపొందిన 19 పంచాయతీలలో బి ఫారం ఇచ్చిన అభ్యర్ధులు కాకుండా సుమారు 8పంచాయతీలో రెబల్ అభ్యర్థులు గెలిచారు.అంటే వైసిపి గెలిచిన గెలవనట్లే అని అర్థం.ఇక్కడ వైసిపి కి బలమైన నాయకుడుకు పార్టీ పగ్గాలు అప్పగిస్తే పార్టీకి పూర్వం వైభవం వస్తుంది అని అభిప్రాయం..కట్ చేస్తే.. మరో 2 నెలల్లో మళ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. కానీ ఈ సారి కూడా వైసీపీ తన ఆధిపత్యం నిలబెట్టుకుంటుందా? అనేది అనుమానంగానే ఉంది. ఎందుకంటే 2019 పరిస్థితులు వేరు.. ఇప్పుడున్న పరిస్థితులు వేరుగా కనిపిస్తున్నాయి.నియోజకవర్గంలో వైసీపీ విజయం అంత సులువుకాదని అర్ధమవుతోంది. ముందు కొత్త ఇంచార్జ్ చంద్రశేఖర్ మండలంలోని ప్రధాన నాయకులను సమన్వయపరిచి , గ్రామలలో గ్రూపులోపే ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతే మండలంలో పార్టీకి తిరుగులేని మెజార్టీ సాధించవచ్చును...చంద్రశేఖర్ గతానికి భిన్నంగా పార్టీ కార్యక్రమాలలో క్రియాశీలకంగా 2లో

## చెన్నారెడ్డి పల్లె

# వైకాపా లో వర్గ పోరు

## - పావులు కదుపుతున్న టీడీపీ




(అగ్ని న్యూస్ ప్రతినిధి, మార్కాపురం) మార్కాపురం నియోజకవర్గం తర్లుపాడు మండలంలోని చెన్నారెడ్డి పల్లె పంచాయతీ లో అధికార వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి వర్గపోరు తలబొప్పి కట్టిస్తుంది.పంచాయతీలో దాదాపు రెండు వేల ఓట్లు ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి సుమారుగా 1100 ఓట్లు వచ్చాయి. టీడీపీ కి 600 ఓట్లు వచ్చాయి.అంటే దాదాపు 500 ఓట్లు వైకాపా కు మెజారిటీ వచ్చింది. ఈ సారి ఇంత మెజారిటీ రావడం కష్టమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీనికి కారణం గ్రామ వైకాపా లో వర్గ విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కుందురు కుటుంబం లో ఉన్న విభేదాల కారణంగా గ్రామంలో వైకాపా పరిస్థితి కాస్తా ఇబ్బందికరంగా మారుతుంది. 2లో

## ఎన్నికలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోండి

**- డి.ఎస్.పి సుందరరావు ను కోరిన టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శాసనాల**




అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం డివిజన్ లో వచ్చే సార్వత్రిక ఎన్నికలు సమర్ధవంతంగా, సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మార్కాపురం డి.ఎస్.పి ఎం. బాలసుందరరావు ను, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం కోరారు. శనివారం ఉదయం శాసనాల,డీఎస్పీ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, అలాగే ఇటీవల కాలంలో సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చోరీలు జరుగుతున్నాయని, కావున వీటిని అరికట్టాలని డీఎస్పీ ని అయన కోరారు. అలాగే త్వరలో జరగనున్న అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో జరిపేందుకు కృషి చేయాలని కోరారు.

## త్రిపురాంతకం నుంచి బెంగుళూరు బస్సు ప్రారంభం




అగ్ని న్యూస్, త్రిపురాంతకం: త్రిపురాంతకం నుంచి బెంగుళూరు వెళ్లే ప్రయాణికుల కోసం వినుకొండ ఆర్టీసీ డిపో వారు బస్సు సౌకర్యం కల్పించారు. నరసరావుపేట నుంచి బయలుదేరి ప్రతిరోజు సాయంత్రం 6 గంటల 25 నిమిషాలకు త్రిపురాంతకం వస్తుంది. కుంట మార్కాపురం, పోరుమామిళ్ల, కడప, మదనపల్లి మీదుగా బెంగళూరుకు చేరుతుంది. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలి వారు తెలిపారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# జిల్లా లో టీడీపీ అభ్యర్థులు వీరే - ప్రకటించిన చంద్రబాబు

అగ్ని న్యూస్,ఒంగోలు: ప్రకాశం జిల్లా లోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ తన అభ్యర్ధులను ప్రకటించింది.ఒంగోలు నుంచి దామచర్ల జనార్దన్, కొండపి నుంచి డోలా బాలవీరాంజనేయ స్వామి, కనిగిరి నుంచి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, సంతనూతలపాడు నుంచి విజయకుమార్,యర్రగొండపాలెం నుంచి గూడూరి ఎరిక్షన్ బాబు లను ప్రకటించారు. పర్చూరు నుంచి ఏలూరి సాంబశివరావు, అద్దంకి నుంచిగొట్టిపాటి రవికుమార్ లను ప్రకటించారు. మార్కాపురం, గిద్దలూరు అభ్యర్ధులను ఇంకా ప్రకటించలేదు. దర్శి నుంచి జనసేన బరిలో ఉండే అవకాశం ఉందని సమాచారం.

# పార్టీ విధేయుడు గూడూరి కే పట్టం

కూడా అటు వైపే మొగ్గుచూపారు. అయితే పార్టీ నాయకత్వం ముఖ్యంగా చంద్రబాబు, లోకేష్ లు వ్యక్తిగతంగా ఇచ్చిన సూచనలతో వైపాలెం ఇన్చార్జ్ వెళ్లేందుకు సిద్ధమయ్యారు.

**వైపాలెం నేతల్లో ఉత్సాహం**

నియోజకవర్గంలోని టీడీపీ నేతల్లో గ్రూపు రాజకీయాలు అధికం. అయితే అందరికీ జడ్పీ వైస్ ఛైర్మన్ మన్నె రవీంద్ర అంటే గౌరవం. వివాదరహిత నేతగా గుర్తింపుపొందిన ఎరిక్షన్ బాబుని నియోజకవర్గ ఇన్చార్జ్ నియమించటంతో స్థానిక అభిప్రాయాలను పక్కనబెట్టి పార్టీ నిర్ణయాన్ని నేతలంతా స్వాగతిస్తున్నారు.మండల,నియోజకవర్గ స్థాయి నాయకులంతా ఎరిక్షన్బాబుకి ఫోన్ చేసిస్వాగతించారు.మరికొందరు ముఖ్యులు కూడా ఎరిక్షన్బాబు ఫోన్ చేసి ఆశీస్సులు తీసుకున్నారు.జిల్లాలోని పార్టీ ప్రముఖులంతా ఎరిక్షన్ బాబుకి శుభాకాంక్షలు ! తెలిపారు. ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, స్వామితో పాటు మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, డాక్టరు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణ రెడ్డి, తెలిపిన వారిలో ఉన్నారు...

**నమ్మకాన్ని నిలబెడతా : ఎరిక్షన్ బాబు...**

'పార్టీ నిర్ణయం, అధినేత చంద్రబాబు మాటే నాకు వేదం. పార్టీ ఏమి ఆదేశించినా, బాబు ఏ మాట చెప్పినా వాటినను సరించి నిఖార్సైన కార్యకర్తగా పనిచేయటమే నాకు తెలుసు. వై.పాలెం ఇన్చార్జ్ కూడా అలానే పనిచేసి వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కృషిచేస్తా' అని ఎరిక్షన్బాబు అన్నారు. వైపాలెం ఇన్చార్జ్ నియామకం అనంతరం అగ్ని న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ తన పరిధిలో తాను కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ కోసం పనిచేశా నన్నారు. ప్రస్తుతం అంతకన్నా అధికంగా పనిచేసి వై.పాలెం నియోజకవర్గంలో టిడిపి పార్టీకి జెండా ఎగరవేస్తానని స్పష్టం చేశారు.

# మండల వైసీపీ నేతల్లో స్తబ్దత..!

పనిచేయని నాయకులను పిలిపించుకొని వారికి "నేనున్నాను అనే" భరోసా ఈవాగలిగితే ఎర్రగొండపాలెం లో గతాని కి కన్నా అత్యధిక మెజార్టీ సాధించవచ్చని విశ్లేషకుల అంచనా... తాటిపత్రి తన రాజకీయ అనుభవాన్ని ఉపయోగించి అందర్నీ సమన్వయ పరుస్తాడని ఆశిద్దాం.

# చెన్నారెడ్డి పల్లె వైకాపా లో వర్గ పోరు

వర్గపోరు ముదరక ముందే సరిచేసుకోక పోతే వైకాపా మెజారిటీ తగ్గిపోయే అవకాశం ఉంది. మరి మండల నాయకులు చెన్నారెడ్డి పల్లె రాజకీయాలు ఎలా సరిచేస్తారో చూడాల్సిందే. కాగా టీడీపీ నాయకులు జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తూ జాగ్రత్తగా పావులు కదుపుతున్నారు.

# ఇంద్ర బస్సుకు రోడ్డు ప్రమాదం

- లారీ బస్సు ఢీ...నుజ్జునుజ్జు అయిన బస్సు
- డ్రైవర్ కు తీవ్ర గాయాలు... ప్రయాణికులు భద్రం...





అగ్ని న్యూస్,పొదిలి: పొదిలి ఆర్టిసి డిపో కు చెందిన ఇంద్ర ఎ.సి బస్సు మాచర్ల వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో లారి బస్సు ఢీ కొనగా ఇరువురు డ్రైవర్లకు తీవ్రగాయాలు అయ్యాయి.బస్సులో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగక పోవడంతో పెద్ద ముప్పుతప్పింది.సంఘటన స్థలం వద్ద బస్సును, లారీని చూస్తే పెద్ద ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

## బీజేపీ ప్రజా పోరు యాత్రను విజయవంతం చేయండి




- నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సమీపంలో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు బిజెపి ఓ బి సి రాష్ట్ర నాయకులు రాజా శ్రీకాంత్ అధ్యక్షతన ప్రజా పోరు యాత్రపై శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిన అధికార పార్టీ దురాగతాలను వెలికి తీసేందుకు బిజెపి ప్రారంభించిన ప్రజా పోరు యాత్రకు ప్రజలందరూ సహకరించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా అధికార పార్టీ ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదని, కేంద్రం అందించిన నిధులను ప్రజలకు చేరువ కాకుండా దుర్వినియోగం చేశారని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా ప్రజలు ప్రాంతీయ పార్టీలకు స్వస్తి చెప్పి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి తోడుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మద్దెల లక్ష్మీదేవి,అసెంబ్లీ కోకన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, ఓబీసీ మండల అధ్యక్షులు ఓర్సు వాసు, మండల జనరల్ సెక్రటరీ పోలిశెట్టి నాగార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్వీ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అన్నాను మర్యాద పూర్వకంగా కలిసిన వైసీపీ దివ్యాంగ నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం: వైఎస్సార్సీపీ దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా నాయకులు గిద్దలూరు శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ను మర్యాద పూర్వకంగా కలిశారు శనివారం మార్కాపురం జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో మార్కాపురం టౌన్ అధ్యక్షుడు నడికట్టు వెంకట రమణారెడ్డి అధ్యక్షతన మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేయాలని కోరారు. దివ్యాంగులకు ఏ సమస్య వచ్చినా తను అండగా ఉంటానని తెలిపారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వైఎస్సార్సీపీ దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడి,ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరలో వచ్చి కలుస్తానని దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి కి తెలిపారు. అనంతరం దివ్యాంగుల నాయకులను ఎమ్మెల్యే అన్నా రాంబాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం రూరల్ అధ్యక్షుడు లుంజల శేఖర్, టౌన్ ఉపాధ్యక్షులు సయ్యద్ రహమాన్, టౌన్ ప్రధాన కార్యదర్శి చముదురి సురేంద్ర, టౌన్ కార్యదర్శి విడుదల అశోక్, టౌన్ కోశాధికారి తుంబేటి వెంకటరమణ మార్కాపురం మండల కార్యదర్శి మహీన్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరి గెలుపు నల్లేరుపై నడకే




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: టీడీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గూడూరి ఎరిక్షన్ బాబు పేరు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. గూడూరి గెలుపు నల్లేరుపై నడకే అని తెదేపా శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశారు. తెదేపా ఎర్రగొండపాలెం అభ్యర్థిగా గూడూరు ఎరిక్షన్ బాబును ప్రకటించిన సందర్భంగ నియోజకవర్గ తెదేపా ఆనందోత్సాహాలతో బాణాసంచా కాల్చి స్వీట్ లను పంచి పెట్టుకున్నారు.నియోజకవర్గంలో గూడూరి ఎరిక్షన్ బాబును గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇస్తామని ఈ సందర్భంగా తెదేపా శ్రేణులు తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth



## చంద్రబాబుకు రుణపడి ఉంటా - గూడూరి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: తనపై నమ్మకంతో తనను మొదటి విడత లోనే అభ్యర్థిగా ప్రకటించిన చంద్రబాబు నాయుడుకి ఆజన్మాంతం రుణపడి ఉంటానని తెదేపా అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో అభ్యర్థిగా ఎరిక్షన్ బాబును ప్రకటించిన వెంటనే కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా గూడూరి మాట్లాడుతూ గడిచిన మూడేళ్లుగా నియోజకవర్గంలో తాను పర్యటన చేస్తూ ప్రజల స్థితిగతులను తెలుసుకున్నానని అన్నారు. వెనుకబడిన ఈ పశ్చిమ ప్రాంతంలో అభివృద్ధి అందని ద్రాక్షగా మారిందన్నారు. మూడు విడతలుగా అధికారం చేపట్టిన నాయకులు నియోజకవర్గ అభివృద్ధిని మరిచారన్నారు. దాచుకో దోచుకో అన్న రీతిలో ప్రవర్తించి అభివృద్ధి ని మరిచారని విమర్శించారు.రానున్నది ప్రజా ప్రభుత్వమని చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే నియోజకవర్గం రూపు రేఖలు మారుస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ వాలంటీర్ అవార్డు అందుకున్న బ్రహ్మారెడ్డి



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదగా కొనకనమిట్ల మండలం నాగంపల్లి సచివాలయం లో వాలంటీర్ గా పని చేస్తున్న కోటపాటి బ్రహ్మారెడ్డి మండల స్థాయి ఉత్తమ వాలంటీర్ అవార్డు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో డియల్డీఓ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాడివారిపల్లిలో బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమం



అగ్ని న్యూస్, తర్లుపాడు: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కందుల రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో తర్లుపాడు మండలంలో తాడివారిపల్లి గ్రామం లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు.నలభై సంవత్సరాలు విలువలతో కూడిన రాజకీయాలకు పెట్టిందే పేరు చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం నాయకులు ఇంటింటికి తిరిగి కార్యక్రమం చేపట్టారు.అక్రమంగా కేసులలో ఇరికించి చంద్రబాబునాయుడును ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వం త్వరలో పతనం అవుతుందని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు.భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమంలో తర్లుపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ప్రిలిమినరీ పరీక్షకు సర్వం సిద్ధం

- మొత్తం 11 పరీక్షా కేంద్రాలు పట్టణంలో 8, గ్రామీణంలో 3 ఏర్పాటు
- కేంద్రాల వద్ద కట్టు దిట్టమైన భద్రత



అగ్ని న్యూస్,మార్కాపురం:నేటి ఉదయం 10.30 గంటల నుంచి 1 వరకు జరగనున్న గ్రూప్ 2 పరీక్ష సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇతర శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేశామని డీఎస్పీ బాలసుందరరావు తెలిపారు.శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఐ ఆవుల వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో 100 మంది పోలీసుల బందోబస్తు నియమించడం జరిగిందని తెలిపారు. 9 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల సమీపంలో సుమారు 200 మీటర్ల దూరంలో జిరాక్స్ సెంటర్లను మూసివేసిస్తున్నట్లు డి ఎస్ పి తెలిపారు. పరీక్ష కేంద్రాల కోసం స్మార్ట్ వాచ్ మొబైల్ ఫోన్, ఐపాడ్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని అంతేకాక మాస్ కాపీ మాల్ ప్రాక్టీస్ చర్యలకు పాల్పడిన అభ్యర్థులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పట్టణంలోని మూడు ప్రాంతాల్లో రైల్వే స్టేషన్, మార్కాపురం బస్టాండ్,మార్కాపురం క్లాక్ టవర్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని వీటిని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మార్కాపురం పట్టణంలోని తొమ్మిది పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయని జిల్లాలో మొత్తం 35 78 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఆయన తెలిపారు అభ్యర్థులు హాల్ టికెట్స్ సూచించిన నియమనిబంధనలు క్షుణ్ణంగా చదువుకొని వాటిని పాటించాలని కోరారు. ఎలాంటి టెన్షన్లు లేకుండా పరీక్షా కేంద్రానికి ముందుగానే చేరుకోవాలని ఆయన సూచించారు. ఏ పరీక్ష కేంద్రం వద్ద అయినా చిన్న ఘటన జరిగిన వెంటనే డయల్ 100, 112 కు సమాచారం అందించాలని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో మార్కాపురం సి ఐ ఆవుల వెంకటేశ్వర్లు, కంభం సిఐ రామ కోటయ్య ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కమనీయంగా సర్వభూపాలుని కళ్యాణం

- స్వామి వారి కళ్యాణం నిర్వహించిన ఉభయదాతలు జవ్వాజి విజయభాస్కర రావు దంపతులు
- కల్యాణ మహోత్సవం లో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జడ్పిటీసి వెన్నా ఇందిరా హనుమారెడ్డి




అగ్ని న్యూస్, తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు పర్యవేక్షణ లో శనివారం ఉదయం స్వామి వారి కళ్యాణం మాఘమాస ముఖా నక్షత్రం మిగులు కాలమందు ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి రమణాచార్యులు,యాజ్ఞీకులుభార్గవరామాచార్యులు, వంశీకృష్ణాచార్యులు, సాయి మోహన్  వేద పండితుల మంత్రోచ్చారణ లతో పండంటి వెన్నెలలో దేవతలు నిర్మించిన కళ్యాణ మండపంలో స్వామివారి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం మామిడాకుల తోరణాలు, అరటి పిలకల స్వాగతాలు, వేద పండితుల మంత్రావచనాలు, మంగళ వాయిద్యాలు నడుమ భక్తులను కనువిందు చేసే విధంగా పండితులు నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించటానికి సుధూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కల్యాణ మహోత్సవం ఉభయ దాతలుగా ఆలయ ధర్మకర్తలు జవ్వాజి విజయభాస్కరరావు దంపతులు వ్యవహరించి కళ్యాణం నిర్వహించారు. స్వామి వారికీ పట్టు వస్త్రాలను తర్లుపాడు జడ్పిటిసి వెన్నా ఇందిరా హనుమా రెడ్డి,తర్లుపాడు విఆర్ ఓ భాస్కర్ రెడ్డి,ఇండ్ల శేఖర్ రెడ్డి దంపతులు అందచేశారు.స్వామి వారి కల్యాణమునకు ముత్యాల తలంబ్రాలు సిద్ధం శివకుమార్ దంపతులు, గోపు వెంకటయ్య దంపతులు అందజేశారు. కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు లడ్డు ప్రసాదాన్ని కొలగట్ల నారాయణరెడ్డి రిటైర్డ్ టీచర్ వారు అందజేశారు. అనంతరం అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ అన్న ప్రసాదం దాతలు యక్కలి బాలమ్మ కుమారులు ప్రియాంక లాడ్జి వారు సమర్పించారు. అనంతరం ఉభయదాతలు సిద్ధం శివకుమార్ దంపతులు, గోపు వెంకటయ్య దంపతుల చే మువ్వ గోపాలుడు హంస వాహనం పై తర్లుపాడు పురవీధుల్లో విహారిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు వాసవి సత్రం సభ్యులు పోలేపల్లి జనార్దన్, కొలగట్ల భాస్కర్ రెడ్డి, కుందురు చిన్న కాసిరెడ్డి, జవ్వాజి బ్రదర్స్,శివాలయం ధర్మకర్త నేరెళ్ల కుమార్,దోగిపర్తి మల్లిఖార్జున, కొలగట్ల కృష్ణారెడ్డి, బేదుదూరి పుల్లయ్య, విఆర్ఓ భాస్కర్ రెడ్డి, కుందురు శ్రీకాంత్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే
only soft copy

## ఉత్తమ వాలంటీర్ అవార్డు అందుకున్న

# రోజా కుమారి



అగ్ని న్యూస్, తర్లుపాడు: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు పంచాయతీ లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన వాలంటీర్ ఇండ్ల రోజా కుమారి ఉత్తమ వాలంటీర్ గా అవార్డు అందుకున్నారు. మండల స్థాయి ఉత్తమ వాలంటీర్ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డియల్డీఓ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురాంతకేశ్వరునికి సేవలో అజయ్ కల్లం





అగ్ని న్యూస్, త్రిపురాంతకం:ప్రముఖ శైవ క్షేత్రం త్రిపురాంతకం లో ఈశ్వరుని, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి ని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి అజయ్ కల్లం శనివారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ఇమ్మడిశెట్టి సుబ్బారావు,ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డిలు స్వాగతం పలికారు. అర్చకులు ప్రసాద్ శర్మ, కుంకుమ ఆర్చన తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శేష వస్త్రాలు అందచేసి ఆశీర్వచనాలు అందించారు.





Cell:9052053003
RR MAN POWERS Your Success is Our Motivation
R R MAN POWER SERVICES
: Our Services :
Security,Bouncers,House Keeping Service,
Garden Work Service,office Boys Service.
Door No .1-0,
Markapur Court Center, 4th Class Employees Complex,
MARKAPUR ,Prakasam Dist, Andhra pradesh,
aravind@rrmanpowers.com
info@rrmanpowers.com
www.rrmanpowers.com


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)